# 57

# దేవుని పట్టణము: సీయోను

## (యెషయా 60)

యెషయా గ్రంథం 60వ అధ్యాయం మొదలుకొని 62వ అధ్యాయం వరకు ప్రజలను ఒక్కసారైనా గద్దించినట్లు వ్రాయబడిలేదు. దేవుని పట్టణమునకు: ఇశ్రాయేలు పరిశుద్ధుడైనవాని పట్టణమైన సీయోనుకు, భవిష్యత్తులో కలుగబోయే మహిమను దేవుడు ఈ అధ్యాయాల్లో బయలుపర్చాడు. ఈ అధ్యాయాలు ప్రత్యేకంగా బబులోను చెర నుండి వారి స్వదేశమునకు తిరిగి వచ్చుచున్న వారిని గూర్చియు యెరూషలేము పట్టణము పునఃనిర్మింపబడుట గూర్చియు ప్రస్తావించుచున్నవని కొందరు ప్రవక్తలు వ్యాఖ్యానిస్తున్నారు. ఏదిఏమైనా, దేవుని పట్టణము గూర్చి ఇవ్వబడిన వర్ణనలు ఒక అక్షరార్థ అర్థవివరణను వివరించుచున్నవి. వాక్యభాగము, చెదరిపోయి చెరగాపట్టబడినవారు మెస్సీయా ఆధ్వర్యం క్రింద ఆధ్యాత్మిక సీయోనులో మాత్రమే సాధ్యమయ్యే మహిమకు తిరిగి వచ్చుటను గూర్చిన వివరమును మించినదై యున్నది.

ఈ అధ్యాయాలలో గల చర్చినీయాంశం గూర్చి జాన్ ఎన్. ఆస్వాల్ట్ ఒక ప్రాముఖ్యమైన సారాంశమును తెలియజేసాడు:

> ఈ అధ్యాయాల యందంతటను ఎనిమిది ప్రధానమైన చర్చినీయాంశాలు పదే పదే అగుపిస్తాయి: దేవుడు తన ప్రజలను రక్షించును; ఆయన వారికి వెలుగునిచ్చును; ఆయన తన మహిమను వారితో కూడ పంచుకొనును; వారు దేవుని గూర్చి ఇశ్రాయేలులో చూచు విషయాలకు జనాంగములు ఆకర్షింపబడును; వారు సీయోను పిల్లలను ఆమెకు మరలా అప్పగింతురు; వారి ఐశ్వర్యమును ఇశ్రాయేలు దేవునికి ఇచ్చుటకు వారు దానిని తీసికొనివచ్చెదరు; ఇశ్రాయేలును నిర్దాక్షిణ్యంగా అణచివేసినవారు తగ్గింపబడి వారిపై ఇశ్రాయేలు హెచ్చింపబడును; ఆమె దేవుని నీతిని అనుభవించును మరియు నిదర్మనముగా నివేదించును.[1]

ఇశ్రాయేలు తన భవిష్యత్ మహిమను సేవకుడైన మెస్సీయా, గ్రంథమందంతటను ప్రవచింపబడిన ప్రవచనాలను నెరవేర్చుటకు తన మహిమతో కూడ వచ్చువాడు, అనుగ్రహించు రక్షణ ద్వారా ఆమె అనుభూతిచెందును.[2] సేవకుడైన మెస్సీయా సంబంధమైన ఈ ప్రవచనాలు ఆయనను సూచించుచున్నవన్ని యేసు తన పరిచర్యను నజరేతులో ప్రారంభించుచుండినప్పుడు రూఢిపర్చాడు (లూకా 4:16–21; యెషయా 61:1, 2 చూడుము). సీయోను యొక్క భవిష్యత్ గమ్యము దేవుడు యేసు క్రీస్తు ద్వారా చేసిన విమోచనా కార్యము ఆధారంగా ఒక ఆధ్యాత్మికమైన గమ్యమై యుండవలసినది.

### దేవుని మహిమ (60:1–3)

నీకు వెలుగు వచ్చియున్నాది, లెమ్ము, తేజరిల్లుము
యెహోవా మహిమ నీమీద ఉదయించెను.
చూడుము భూమిని చీకటి కమ్ముచున్నది

కటికచీకటి జనములను కమ్ముచున్నది
యెహోవా నీమీద ఉదయించుచున్నాడు
ఆయన మహిమ నీమీద కనబడుచున్నది
జనములు నీ వెలుగునకు వచ్చెదరు
రాజులు నీ ఉదయకాంతికి వచ్చెదరు.

మొదటి మూడు వచనాల్లో, సీయోను (యెరూషలేము), మెస్సీయా యొక్క పరిచర్య ఫలితంగా ఉద్భవించు "ఆధ్యాత్మికమైన" సీయోనునకు ఒక రూపకాలంకారంగా సంబోధింపబడింది. "వెలుగు"ను గూర్చి యెషయా వర్ణించుచున్న చిత్రము మెస్సీయా యొక్క రక్షణ, పవిత్రత, మరియు దీవెనను సూచించినది. యెహెజ్కేలు చూచిన దర్శనములో "దేవుని మహిమ" ఆయన కాపుదలను సమకూర్చు సన్నిధికి ప్రతీకాత్మకంగా ఉన్నట్లే, "యెహోవా మహిమ నీమీద ఉదయించినది" అను మాటలు ఆధ్యాత్మిక సీయోను గూర్చిన ఒక ప్రవచనమై యుండినవి.

"నీకు వెలుగు వచ్చియున్నది; లెమ్ము తేజరిల్లుము" అని దేవుడు సెలవిచ్చాడు (వచనం 1). "లెమ్ము" మరియు "తేజరిల్లుము" ఈ రెండునూ ఆజ్ఞలే. "వెలుగు" యొక్క రూపకాలంకారమును యెషయా ఇతర ప్రవక్తల కంటే ఎక్కువ తరుచుగా ఉపయోగించాడు. ఆయన "యెహోవా వెలుగు" అనియు (2:5), "జనములకు వెలుగు" అనియు (42:6; 49:6; 51:4 చూడుము), "యెహోవాయే నీకు నిత్యమైన వెలుగు" అనియు (60:19, 20) పలికాడు.[3]

అటుతరువాత ఆయన, "యెహోవా మహిమ నీమీద ఉదయించినది" అని చెప్పుచున్నాడు. యూదా యొక్క దుర్మార్గమునుబట్టి దేవాలవయము మరియు యెరూషలేములో నుండి "దేవుని మహిమ" వెడలిపోవుచుండిన దృశ్యాన్ని యెహెజ్కేలు చిత్రీకరించుచున్నాడు (యెహెజ్కేలు 10:4, 18; 11:23). పవిత్రము చేయబడి పునఃరుద్ధరింపబడిన ప్రజలకు ఈ మహిమ తిరిగి వచ్చునని కూడ ఆయన ప్రవచించాడు (యెహెజ్కేలు 43:1-9). దేవుని మహిమ విమోచింపబడి, శుద్ధము చేయబడినవారి చేత మాత్రమే చూడనగును.

"భూమిని చికటి కమ్ముకొనును ..." అను ప్రకటన (వచనం 2ఎ) ముంచెత్తబడియున్న లోకమునకు ఒక రూపకాలంకారమై యున్నది. ఈ లోకమునకు, దేవుడు ఒక వాగ్దానము నిచ్చుచున్నాడు: "యెహోవా నీ మీద ఉదయించుచున్నాడు మరియు ఆయన మహిమ నీ మీద కనబడుచున్నది. జనములు నీ వెలుగునకు వచ్చెదరు ..." (వచనాలు 2బి, 3). ఇశ్రాయేలు యొక్క "వెలుగు" దేవుడే. మరొకపరాయ్యము, వాగ్దానములు ఒకే ప్రజకు పరిమితము చేయబడలేదు కానీ సమస్త "జనములకు" ఉద్దేశింపబడినవని మనము గమనించుచున్నాము.

## దేవుని మహిమ వలన కలుగు ఫలితములు (60:4-14)

### జనముల ఐశ్వర్యము (60:4-9)

కన్నులెత్తి చుట్టు చూడుము
వీరందరు కూడుకొని నీయొద్దకు వచ్చుచున్నారు

నీ కుమారులు దూరమునుండి వచ్చుచున్నారు
నీ కుమార్తెలు చంకనెత్తబడి వచ్చుచున్నారు.
నీవు చూచి ప్రకాశింతువు
నీ గుండె కొట్టుకొనుచు ఉప్పొంగును
సముద్రవ్యాపారము నీ వైపు త్రిప్పబడును
జనముల ఐశ్వర్యము నీయొద్దకు వచ్చును.
ఒంటెల సమూహము మిద్యాను ఏయిఫాల లేత ఒంటెలును
నీ దేశముమీద వ్యాపించును
వారందరు షేబనుండి వచ్చెదరు
బంగారమును ధూపద్రవ్యమును తీసికొనివచ్చెదరు
యెహోవా స్తోత్రములను ప్రకటించెదరు.
నీ కొరకు కేదారు గొఱ్ఱెమందలన్నియు కూడుకొనును
నెబాయోతు పొట్టేళ్లు నీ పరిచర్యకు ఉపయోగములగును
అవి నా బలిపీఠముమీద అంగీకారములగును
నా శృంగార మందిరమును నేను శృంగారించెదను.
మేఘమువలెను ఎగయు గువ్వలవలెను గూళ్లకు ఎగసి
వచ్చు వీరెవరు?
నీ దేవుడైన యెహోవా నామమునుబట్టి
ఆయన నిన్ను శృంగారించినందున
ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుని నామమునుబట్టి
దూరమునుండి నీ కుమారులను తమ వెండి బంగారములను
తీసికొని వచ్చుటకు
ద్వీపములు నా కొరకు కనిపెట్టుకొనుచున్నవి
తర్షీషు ఓడలు మొదట వచ్చుచున్నవి.

"కన్నులెత్తి చుట్టు చూడుము" అని పలుకుచు ప్రజలకు ఒక పిలుపునిచ్చుటతో యెషయా ఈ చర్చను ప్రారంభిస్తున్నాడు (వచనం 4). దేశ బహిష్కృతులైనవారు తిరిగి వచ్చుచుండిన ఒక గొప్ప సంచయమును ఆయన చిత్రించుచున్నాడు ("నీ కుమారులు దూరము నుండి వచ్చుచున్నారు, నీ కుమార్తెలు చంకనెత్తబడి వచ్చుచున్నారు"). "ఎత్తబడి" అను పదమునకు సమానమైన హెబ్రీ పదము, "ఆమేన్" అను పదమునకు ఏదైతే మూలమై యున్నదో అదే దీనికిని వర్తించును. అనగా "ఒక దాది చేత ఎత్తుకొనబడిన … దృఢము, కచ్చితము చేసికొనబడిన" అని అర్థము.[4] యూదా యొక్క ప్రతిస్పందన 5వ వచనం మొదటి భాగంలో అగుపించును: "నీవు చూచి ప్రకాశింతువు, నీ గుండె కొట్టుకొనుచు ఉప్పొంగును."

దేశబహిష్కృతులైనవారు తిరిగి రావడం మాత్రమే కాదు, "జనముల ఐశ్వర్యము" వారికివ్వబడవలసినదై యుండును. ఈ "ఐశ్వర్యము"ను యెషయా ఇలా వర్ణిస్తున్నాడు, "సముద్ర వ్యాపారము" (వచనం 5బి), "ఒంటెల సమూహము" మరియు "లేత ఒంటెలు" (వచనం 6ఎ), "బంగారము" మరియు "ధూపద్రవ్యము" (వచనం 6బి), "కేదారు గొర్రెమందలు" మరియు "నెబాయోతు పొట్టేళ్లు" (వచనం 7), వీటితో పాటు "వెండి మరియు బంగారము" (వచనం 9) అను పరిభాషలో చెప్పుచున్నాడు. ఈ వస్తుసముదాయమంతయు సుదూర ప్రాంతములలో నుండి అనగా తూర్పున నున్న ఎడారి ప్రదేశముల నుండి ("మిద్యాను మరియు ఏయిఫా"; వచనం 6ఎ; "కేదారు" మరియు "నెబాయోతు"; వచనం 7), దక్షిణమున ("షేబ"; వచనం

6బి), మరియు పశ్చిమమున గల సుదూర ప్రాంతముల ("ద్వీపములు" మరియు "తర్షీషు"; వచనం 9) నుండి వచ్చును. మిద్యాను, ఏయిఫా, మరియు షేబ ప్రాంతములు దక్షిణ అరేబియా ఎడారిలో ఉండెను. తర్షీషు స్పెయిన్ దేశములో ఉండియుండునని భావింపబడినది మరియు అది గొప్ప ఓడలకు ప్రసిద్ధిచెందియుండినది (2:16; 23:1, 14 చూడుము).

గువ్వలు వాటి గూళ్లకు ఎగసివెళ్లుచుండు చందమున (వచనం 7) జనములు దేవుని యొద్దకు వచ్చుచుండగా బల్యర్పణల నిమిత్తము జంతువులు సమృద్ధిగా తీసికొనిరాబడును (వచనం 8). "తర్షీషు ఓడల" యొక్క "తెల్లని తెరచాపలు" దేవుని పరిశుద్ధ పర్వతము, సీయోను వైపుగా వెళ్లుచున్న మేఘముల వలె, దారి చూపుటకు ముందువెళ్లుచున్నట్లు యెషయా చిత్రించుచున్నాడు. ఈ కార్యకలాపములో, "నా శృంగార మందిరమును నేను శృంగారించెదను" అని దేవుడు సెలవిచ్చుచున్నాడు. ఆయన నిన్ను శృంగారించియున్నాడు గనుక ఇదంతా కూడ "నీ దేవుడైన యెహోవా నామమునుబట్టి, ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుని నామమునుబట్టి" చేయబడవలసి యున్నది (వచనం 9).

### విదేశీయుల సహాయము (60:10-14).

అన్యులు నీ ప్రాకారములను కట్టుదురు
వారి రాజులు నీకు ఉపచారము చేయుదురు
ఏలయనగా నేను కోపపడి నిన్ను కొట్టితినిగాని
కటాక్షించి నీ మీద జాలిపడుచున్నాను.
నీయొద్దకు జనముల భాగ్యము తేబడునట్లు
వారి రాజులు జయోత్సవముతో రప్పింపబడునట్లు
నీ ద్వారములు రాత్రింబగళ్లు వేయబడక
నిత్యము తెరువబడి యుండును.
నిన్ను సేవింపనొల్లని జనమైనను రాజ్యమైనను నిలువదు
అట్టి జనములు నిర్మూలము చేయబడును.
నా పరిశుద్ధాలయపు అలంకారము నిమిత్తమై
లెబానోను శ్రేష్ఠమైన దేవదారు వృక్షములును
సరళవృక్షములును గొంజిచెట్లును నీయొద్దకు తేబడును
నేను నా పాదస్థలమును మహిమపరచెదను.
నిన్ను బాధించినవారి సంతానపువారు
నీ యెదుటికి వచ్చి సాగిలపడెదరు
నిన్ను తృణీకరించినవారందరు వచ్చి నీ
    పాదములమీద పడెదరు.
యెహోవా పట్టణమనియు ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుని
    సీయోననియు నీకు పేరు పెట్టెదరు.

ఇతర దేశముల నుండి తీసికొనిరాబడవలసియున్న ఐశ్వర్యముతోపాటు, ప్రజలు కూడుకొనుచుందురని దేవుడు సెలవిచ్చుచున్నాడు; "అన్యులు నీ ప్రాకారములు కట్టుదురు, వారి రాజులు నీకు ఉపచారము చేయుదురు; ... నీ ద్వారములు రాత్రింబగళ్లు వేయబడక, నిత్యము తెరవబడి యుండును" (వచనాలు 10, 11). ఈ వర్ణన చెదరిపోయి బబులోనులో చెరగా పట్టబడినవారు తిరిగి వచ్చుచుండిన పరిస్థితుల ప్రకారము లేదని గమనించాలి.

ఆ సమయంలో, ప్రాకారములు మరమ్మతు చేయబడునట్లును రాత్రి వేళల్లో ద్వారములు మూయబడునట్లును ప్రత్యేక శ్రద్ధ వహించబడింది. (నెహెమ్యా 3; 4; 7:3.) పునఃనిర్మాణ ప్రక్రియకు అడ్డుతగులుటకు విదేశీ రాజులు వారి సాయశక్తులా ప్రయత్నించారు. కాబట్టి, నివేదిక భౌతిక పరిస్థితులకు ఆవల యున్న ఒక ఆధ్యాత్మిక అన్వయాన్ని కలిగియుండవలెను. శేషము యెరూషలేమునకు తిరిగి వచ్చుటతో దేవుని విమోచనా ప్రణాళిక ప్రారంభమయ్యింది, కానీ అది మెస్సీయా రాకడ కొరకు ఆశతో ఎదురుచూచింది.

12వ వచనం మొదలుకొని 14వ వచనం వరకు, ప్రవక్త సంపన్నమైన మనఃకల్పనను ఉపయోగిస్తున్నాడు. “యెహోవా పట్టణము, ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుని సీయోను” (వచనం 14) వర్ణింపబడింది. యెరూషలేము పునఃనిర్మాణము నిమిత్తము “జనముల ఐశ్వర్యము” (వచనం 11) తీసికొనిరాబడుతుంది, సొలొమోను దేవాలయము నిర్మింపబడినప్పుడు ఉపయోగింపబడినట్లుగానే, “నా పరిశుద్ధాలయపు అలంకారము నిమిత్తమై” (వచనం 13), లెబానోను వృక్షములు ఉపయోగింపబడును. దేవుని ప్రజలకు సేవ చేయుటకు తృణీకరించు ఏ జనమైనను లేక రాజ్యమైనను నశించును లేదా శిథిలమగును (వచనం 12). ఇదివరకు ఇశ్రాయేలుకు చెందియుండి నిర్దాక్షిణ్యంగా అణచివేయువారి పిల్లలు తిరిగి యథాస్థితికి వచ్చిన, ఆధ్యాత్మిక ఇశ్రాయేలునకు విధేయతతో వంగి నమస్కరిస్తారు (వచనం 14).

### అధఃపతనము నుండి ఔన్నత్య స్థితిలోనికి (60:15–22)

నీవు విసర్జింపబడుటనుబట్టియు ద్వేషింపబడుటను బట్టియు
ఎవడును నీ మార్గమున దాటిపోవుట లేదు.
నిన్ను శాశ్వత శోభాతిశయముగాను
బహు తరములకు సంతోషకారణముగాను చేసెదను.
యెహోవానగు నేను నీ రక్షకుడననియు
బహు పరాక్రమముగల యాకోబు దేవుడనగు నీ
    విమోచకుడననియు నీకు తెలియబడునట్లు
నీవు జనముల పాలు కుడిచి రాజుల చంటి పాలు త్రాగెదవు.
నేను ఇత్తడికి ప్రతిగా బంగారమును తెచ్చుచున్నాను
ఇనుమునకు ప్రతిగా వెండిని కఱ్ఱకు ప్రతిగా ఇత్తడిని
    రాళ్లకు ప్రతిగా ఇనుమును తెచ్చుచున్నాను.
సమాధానమును నీకధికారులుగాను
నీతిని నీకు విచారణకర్తలుగాను నియమించుచున్నాను.
ఇకను నీ దేశమున బలాత్కారమను మాట వినబడదు
నీ సరిహద్దులలో పాడు అను మాటగాని నాశనము
    అను మాటగాని వినబడదు
రక్షణయే నీకు ప్రాకారములనియు ప్రఖ్యాతియే నీ
    గుమ్మములనియు నీవు చెప్పుకొందువు.
ఇక మీదట పగలు సూర్యుని ప్రకాశము నీకు వెలుగుగా ఉండదు
నీకు వెలుగిచ్చుటకై చంద్రుడు ఇకను ప్రకాశింపడు
యెహోవాయే నీకు నిత్యమైన వెలుగువును
నీ దేవుడు నీకు భూషణముగా ఉండును.
నీ సూర్యుడికను అస్తమింపడు

నీ చంద్రుడు క్షీణింపడు
యెహోవాయే నీకు నిత్యమైన వెలుగుగా ఉండును
నీ దుఃఖ దినములు సమాప్తములగును
నీ జనులందరు నీతిమంతులై యుందురు
నన్ను నేను మహిమపరచుకొనునట్లు
వారు నేను నాటిన కొమ్మగాను నేను చేసిన పనిగాను ఉండి
దేశమును శాశ్వతముగా స్వతంత్రించుకొందురు.
వారిలో ఒంటరియైనవాడు వేయిమందియగును
ఎన్నికలేనివాడు బలమైన జనమగును
యెహోవానగు నేను తగినకాలమున ఈ కార్యమును
    త్వరపెట్టుదును.

"నిన్ను శాశ్వత శోభాతిశయముగా చేసెదను," అని దేవుడు ఘోషించాడు (వచనం 15). "శోభాతిశయము"నకు హెబ్రీ భాషలో గల *ga'on,* "ఉత్తమత్వము" లేక "ఉన్నత స్థానములో ఉంచుట" అని కూడా అనువదింపబడవచ్చును.[6] వారు అదివరకు అనుభవించిన అధఃపతన స్థితికి బదులుగా, దేశబహిష్కృతులు గావింపబడినవారు ఇప్పుడు ఔన్నత్యమైన స్థితిలోనికి హెచ్చింపబడవలసినవారై యుండిరి.

"నీవు జనముల పాలు కుడిచెదవు" (వచనం 16) అనునది ఒక సన్నిహితము మరియు మృదుత్వముగల సంబంధము గూర్చిన ఆలోచనను చెప్పుచున్న ఒక అసాధారణమైన ఆకృతియై యున్నది. ఇట్టి అనుబంధమును ఏర్పరచుకొనుట వలన కలుగు ఫలితమును దేవుడు బయలుపర్చాడు: "అప్పుడు యెహోవానగు నేను, నీ రక్షకుడను మరియు బహుపరాక్రమముల యాకోబు దేవుడనగు నీ విమోచకుడనని, నీవు తెలిసికొందువు." విమోచనము ఇశ్రాయేలు పరాక్రమము ద్వారా కాదు, దేవుని చేతనే కలుగజేయబడుతుంది. దేవుని చేత అనుగ్రహింపబడిన గొప్ప ఐశ్వర్యముతో బంగారము, వెండి, ఇత్తడిని, మరియు ఇనుము - వ్యతిరిక్తమగు అదృష్టములు అందరికిని విదితముగా కనిపించును (వచనం 17).

"బలాత్కారము" మరియు "నాశనము"తో కూడియుండిన మునుపటి పరిస్థితుల స్థానంలో (వచనం 18) "రక్షణ" మరియు "ప్రఖ్యాతి" ప్రత్యామ్నాయముగా నెలకొల్పబడును. ప్రాకారములు మరియు గుమ్మములు భూసంబంధమైన పట్టణము యొక్క కాపుదల నిమిత్తము ఉద్దేశింపబడినవై యున్నవి. దేవుని పట్టణంలో, అవి "రక్షణ" మరియు "ప్రఖ్యాతి"కి ప్రతినిధులుగా ఉంటాయి.

"ఇకమీదట పగలు సూర్యుని ప్రకాశము నీకు వెలుగుగా ఉండదు, నీకు వెలుగిచ్చుటకై చంద్రుడు ఇకను ప్రకాశింపడు" (వచనం 19ఎ). పట్టణమంతటికి ప్రకాశవంతమైన వెలుగిచ్చుటకై, "యెహోవాయే నీకు నిత్యమైన వెలుగుగా ఉండును …" అని దేవుడు సెలవిచ్చాడు (వచనం 19బి)! దేవుని "వెలుగు"ను గూర్చిన మనఃకల్పన ప్రజల మధ్య ఉన్న దైవికమైన సన్నిధి గూర్చి తెలియజెప్పుటకు యెషయా గ్రంథంలో విరివిగా ఉపయోగింపబడెను. (2:5; 9:2; 10:17; 60:1 చూడుము.) ప్రకటన 22:5లో పరలోక యెరూషలేమును వర్ణించుటకు ఉపయోగింపబడిన మనఃకల్పన ఇదే. "నీ దేవుడు నీకు భూషణముగా ఉండును" అని కూడా దేవుడు చాటి చెప్పాడు! దేవుని దైవికమైన సన్నిధి

"నిత్యమైనది" (వచనం 20). ఆయన సన్నిధినిబట్టియే, "దుఃఖదినములు సమాప్తమగును."

వర్ణింపబడిన పరిస్థితులలో, "నీ జనులందరు నీతిమంతులై యుందురు" అని దేవుడు సెలవిచ్చుచున్నాడు (వచనం 21ఎ). ఒకనిని నీతిమంతునిగా చేయుట అది దేవుని పని, మానవుని పని కాదు. నీతిమంతులు "(ఆయన) నాటిన కొమ్మగాను, (ఆయన) చేసిన పనిగాను" ఆయియున్నారు (వచనం 21బి) "ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు; ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుందునో, వాడు బహుగా ఫలించును, ఏలయనగా నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు" అని యేసు తన శిష్యులతో చెప్పాడు (యోహాను 15:5). ఇదే విధంగా, ఇశ్రాయేలు, దేవుడు నాటిన కొమ్మయై యుండెను. "వారిలో ఒంటరియైనవాడు వేయిమందియగును, ఎన్నికలేనివాడు బలమైన జనమగును" అని దేవుడు సెలవిచ్చాడు (వచనం 22). "యెహోవానగు నేను," "తగినకాలమున" ఈ కార్యమును త్వరపెట్టుదును.

నూతన సీయోను నీతిమంతులతో నిండియుండును, దౌర్జన్యంగా దాని పైబడు శత్రువులెవరును ఉండరు. జాన్ ఎన్. ఆస్వాల్ట్ ఈ విధంగా వ్రాయుచున్నాడు, "ఈ సందర్భంలో, అదివరకటి సంభవముల ద్వారా వచ్చిన గ్రహింపు వలన గల ప్రయోజనము ఫలితంగా, ఇక్కడ నున్న వాగ్దానములు రెండు సంభవములను, మెస్సీయా, యేసు క్రీస్తు యొక్క మొదటి మరియు రెండవ రాకడను సూచించుచున్నవని మనము తెలిసికొనుచున్నాము. 'కాలము సంపూర్ణమైనప్పుడు, దేవుడు తన కుమారుని పంపెను' అని పౌలు చెప్పుచున్నప్పుడు, ఆయన ఈ వచనమును ఉల్లేఖించి చెప్పుచుండవచ్చును (గలతీయులు 4:4)."[7]

---

సూచనలు

[1]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 40-66,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1998), 535. [2]యెషయా 9:1–7; 11:1–16; 42:1–4; 49:5–7. [3]ప్రవక్తల గ్రంథములలో (NASBలోఎ) "వెలుగు" అను పదము 48 పర్యాయాలు అగుపిస్తుంది, వీటిలో 29 యెషయా గ్రంథంలోనే అగుపిస్తాయి. ప్రవక్తల గ్రంథములలో ఇతర చోట్ల గల ఉదాహరణముల కొరకు, యిర్మీయా 13:16; హోషేయ 6:5; ఆమోసు 5:18, 20; మీకా 7:8, 9 చూడుము. [4]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1972), 52. [5]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985: reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 488. [6]Brown, Driver, and Briggs, 144. [7]Oswalt, 561.

---

## వాక్యభాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ అపేక్షతో జీవించుట ❖❖❖

### అధ్యాయం 60

60వ అధ్యాయంలో ఒక్క గద్దింపు పలుకైనను లేకుండానే, భవిష్యత్తులో ఆమెకు కలుగు మహిమ కొరకు అపేక్షించవలెనని, యెరూషలేమునకు తెలుపబడింది. ఆమె క్షమింపబడినదని,

అంగీకరింపబడినదని, మరియు దేవుని బాహుబలము ధరింపజేయబడినదని చూచుకొనుటకు తానే తగు జాగ్రత్త వహించవలసి యుండినది. “యెహోవా నీ మీద ఉదయించుచున్నాడు, ఆయన మహిమ నీ మీద కనబడుచున్నది” (వచనం 2బి). ఆయన మహిమ వచ్చుచున్నదను విషయము ఎట్టి పరిస్థితుల్లోను సంశయించుటకు అవకాశమే లేని అంశమై యుండినది. అది అప్పటికే వచ్చియున్నదన్నట్లుగానే దేవుడు మాటలాడాడు. “నీకు వెలుగు వచ్చియున్నది, లేమ్ము, తేజరిల్లుము” అని ఆయన సెలవిచ్చుచున్నాడు (వచనం 1ఎ). ముమ్ముందుండిన రోజులు ఆమెకు జనుల గౌరవమును, సమృద్ధియైన సౌభాగ్యమును, దేవుని నిత్య వెలుగును, మరియు మెస్సీయా పరిపాలనను తెచ్చిపెట్టును. ఎంత గొప్ప మహిమాన్వితమైన వాగ్దానములు కదా!

మన ఆధ్యాత్మిక జీవితానికి సంబంధించిన ఒక కోణాన్ని – “అపేక్షతో జీవించుట” కోణం, “విశ్వాసముతో జీవించుట” దృశ్యం – ఈ అధ్యాయం మన దృష్టికి తెచ్చుచున్నది. ఈ మాటలు లిఖింపబడిన సమయంలో, యెరూషలేము ఘోరంగా పాపముతో నిండినదై, అలసట చెందినదై, ఓటమియను ధూళిలో కూర్చున్నదై యుండెను. ఆ సమయంలో యెరూషలేములోని ఏ ఒక్కరైనను వారి చుట్టుముట్టు చూచి జనములు బహుమతులతోను ప్రశంసలతోను పట్టణములోనికి ప్రవేశించుటను చూడలేకపోయారు. పలుకబడిన ప్రవచనము విశ్వసనీయులైనవారి అంతరంగములో ఒక నూతన దర్శనమును కలుగజేయుట, సంభవింపబోవుచుండిన దాని చిత్రమును చిత్రించుట ద్వారా వారి హృదయాలలో ప్రేరేపణ కలుగజేయవలెనను సదుద్దేశంతో పలుకబడింది.

మన సంగతేమిటి? దేవుడు వాగ్దానముల నెరవేర్పుకొరకు అపేక్షతో జీవించవలెనని మనము కోరబడుట లేదా? పరిశుద్ధ లేఖనములలోని ఒక భాగమై వాగ్దానములతో నిండియున్న ఈ అధ్యాయం, నీతిమంతుడైనవాడు ఈ లోకంలో జీవించాల్సిన జీవితం గూర్చి మనకేమి తెలియజెప్పుచున్నది?

*క్రీస్తునందలి మన జీవితం దేవుడు సెలవిచ్చిన విషయాల్లో నమ్మకముంచుచున్న జీవితమై యుండాలని అది మనకు గుర్తుచేయుచున్నది.* ఆశ్చర్యకరమైనదేదో ఒకటి రానైయుండినదని యెరూషలేము వాస్తవ్యులు ఎరిగియుండిరి, కానీ వారు దానిని చూడలేదు. అది సాధ్యమగునని మాత్రమే ఉన్నతమైన అలంకారిక శైలిలో అపేక్షించుచుండిరి. వారు దేవుని వాక్కుపై సంపూర్తిగా ఆధారపడుచు అది జరుగునని నమ్మాల్సియుంటుంది. యెరూషలేము వలె గాక, ఇప్పుడు మనకు వాస్తవమైనవి, అనుభవంలోనికి తెచ్చుకొన్నవియు అనేక దీవెనలున్నవి. మన చుట్టూర అసంఖ్యాకమైన మహిమలు మరియు మనపైనున్న ఆధ్యాత్మిక భాండాగారములతో మనము క్రైస్తవ యుగములో జీవించుచున్నాము. వాస్తవానికి, మనము పరలోక స్థలములలో క్రీస్తుతో కూడ సింహాసనాసీనులమై యున్నాము. (ఎఫెసీయులకు 1:3 చూడుము.) ఏదిఏమైనా, దేవుడిచ్చిన వాగ్దానములలో కొన్ని నెరవేరవలసి యున్నవి. యేసు వాగ్దానమిచ్చినట్లు ఆయన యిప్పటికిని మరలా రాలేదు (మత్తయి 24:30; 26:64; మార్కు 13:26; 14:62 చూడుము). నూతన ఆకాశములో నుండి నూతన యెరూషలేము దిగి వచ్చుటను మనము యింకా అనుభవించలేదు (ప్రకటన 3:12; 21:2). దేవుడు మన కన్నుల నుండి ప్రతి బాష్ప బిందువును తుడిచివేయు ఆ రోజు కొరకు మనము యింకా వేచియున్నాము (ప్రకటన 7:17; 21:4). ఈ వాగ్దానములు మరియు ఇతర వాగ్దానముల నెరవేర్పు

కొరము మనము వేచియుంటూ, "(వాగ్దానముల ఫలమును) అనుభవించి దూరమునుండి వారిని ఆహ్వానించి, మనము భూమి మీద పరదేశులమును యాత్రికులమునై యున్నామని ఒప్పుకొని, విశ్వాసముతో జీవించుచున్నాము" అని మనకు ముందుగా వెళ్లినవారితో కూడ కలిసి చెప్పవలసి యున్నది (హెబ్రీయులకు 11:13).

*క్రీస్తునందలి మన జీవితము రానైయున్న దానికొరకైన అపేక్షవలన సంరక్షింపబడుచున్నదని అది మనకు గుర్తుచేయుచున్నది.* యెరూషలేము పట్టణ పౌరులు అపేక్షతో జీవించుచుండిరి. వారు రానైయుండిన దాని సంబంధిత సందేశాన్ని వారి హృదయాల్లో దాచుకొన్నారు. వారు ఈ ఆలోచనలను వారి మనస్సుల్లోనే ఉంచుకొన్నారు గనుక వారు కష్టకాలములో క్లిష్ట పరిస్థితుల్లో వాటి వలన స్థిరులై యుండిరి. వారు దేవునితో కూడ నడచిన నడక వారికి అది ఎంతో అర్థవంతమైనదై యుండింది, మరియు ఆయన యందలి వారి జీవితం అద్భుతంగా ఉండింది. కష్టాలు కలిగినప్పుడు, "ఈ పరీక్ష గూర్చి నేను కంగారుపడాల్సిన కారణమేదియు లేదు. కేవలము రానైయున్న దానిపై దృష్టిని నిలిపియుంచుదును" అని వారు చెప్పగలిగి యుండిరి, ఒక విధంగా, మనము కూడ అట్టి అపేక్ష వలననే సంరక్షింపబడుచున్నాము. "అయినను మనమాయన వాగ్దానమునుబట్టి క్రొత్త ఆకాశముల కొరకును క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము, వాటియందు నీతి నివసించును. కాబట్టి, ప్రియులారా, వీటి కొరకు మీరు కనిపెట్టువారు, గనుక శాంతముగలవారై, ఆయన దృష్టికి నిష్కళంకులుగాను నిందారహితులుగాను, కనబడునట్లు జాగ్రత్తపడుడి. మరియు మన ప్రభువుయొక్క దీర్ఘ శాంతము రక్షణార్థమైనదని యెంచుకొనుడి; ఆలాగు మన ప్రియ సహోదరుడైన పౌలు కూడ, తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున, మీకు వ్రాసియున్నాడు" అని పేతురు వ్రాసాడు (2 పేతురు 3:13-15).

*క్రీస్తునందలి మన జీవితం కంటికి కనబడు వాటి కంటే ఎక్కువగా కంటికి కనబడని వాటిపై దృష్టి కేంద్రీకరించునని అది మనకు గుర్తుచేయుచున్నది.* ఈ అధ్యాయం విషయంలో, దాని భవిష్యత్తు గూర్చి దేవుడు యెరూషలేమునకు సెలవిచ్చినదేమిటో, అది ప్రవచనమై యుండింది. "ఇకమీదట పగలు సూర్యుని ప్రకాశము నీకు వెలుగుగా ఉండదు, నీకు వెలుగిచ్చుటకై చంద్రుడు ఇకను ప్రకాశింపడు; కానీ యెహోవాయే నీకు నిత్యమైన వెలుగవును, మరియు నీ దేవుడు నీకు భూషణముగా ఉండును" అని ప్రజలకు తెలియజెప్పబడింది (వచనం 19). ఆయన పలికిన ఈ కచ్చితమైన ప్రవచన వాక్కును వారు నమ్మారా? వారు నమ్మవలెనంటే, కంటికి కనబడు వాటి కంటే ఎక్కువగా కంటికి కనబడని వాటిపైనే వారి దృష్టిని కేంద్రీకరించాల్సి ఉంటుంది. అదే విధంగా, క్రైస్తవుడు విశ్వాసమను నేత్రములతో చూస్తాడు: "మేము దృశ్యమైనవాటిని చూడక, అదృశ్యమైనవాటినే నిదానించి చూచుచున్నాము" (2 కొరింథీయులకు 4:18ఎ). యేసును గూర్చి, పేతురు, "మీరాయనను చూడకపోయినను, ఆయనను ప్రేమించుచున్నారు, ఇప్పుడు ఆయనను కన్నులార చూడకయే, విశ్వసించుచు, చెప్పనశక్యమును మహిమాయుక్తమునైన సంతోషముగలవారై ఆనందించుచున్నారు" అని చెప్పుచున్నాడు (1 పేతురు 1:8).

## ❖❖❖ “నీకు వెలుగు వచ్చియున్నది” ❖❖❖
## (అధ్యాయం 60)

ఆయన ప్రజలు ఇంటికి రావాలని దేవుడు వారిని పిలుచుచూ, సీయోను మహిమపర్చబడునని కూడ వారికి తెలియజెప్పాడు. 60:1-11లో గల యెషయా మాటలు ఇలాంటి విషయమే ప్రకటన గ్రంథంలో ఏదో ఒకటి ఉన్నదికదా అన్నట్లు ధ్వనిస్తున్నాయి. యెషయా గ్రంథం మరియు ప్రకటన గ్రంథం అనేక సామ్యములను పంచుకొంటాయి. “నీకు వెలుగు వచ్చియున్నది, లెమ్ము, తేజరిల్లుము, యెహోవా మహిమ నీ మీద ఉదయించెను” అని యెషయా రచించాడు (వచనం 1). “(అక్కడ రాత్రి లేనందున) దాని గుమ్మములు పగటివేళ ఏమాత్రమును వేయబడవు; జనములు తమ మహిమను ఘనతను దాని లోనికి తీసికొని వచ్చెదరు” అని యోహాను రచించాడు (ప్రకటన 21:25, 26). ప్రకటన గ్రంథం పరలోకం గూర్చి చెప్పుచున్న గ్రహింపు కలుగుచుండగా, ఈ 60వ అధ్యాయంలో యెషయా పరలోకాన్ని వర్ణిస్తున్నాడని నేననుకొనను.

ఒక సారి నాకొక ఆసక్తికరమైన అనుభవము కలిగింది. పరలోకము ఈ పుడమిపై ఉండునని ఒక క్రైస్తవ శాఖకు సంబంధించిన సభ్యుడొకరు నన్ను ఒప్పించడానికి ప్రయత్నించాడు. ఆయన తన వాదమును సమర్థించుకొనుటకు ఈ వాక్యభాగములను ఉపయోగించుకొనుచుండెను. చెదరిపోయి చెరగా పట్టబడినవారు తిరిగి తమ స్వదేశమునకు వచ్చుట గూర్చి యెషయా చెప్పుచున్నాడని పరిశుద్ధ సత్యవేదమునకు సంబంధించిన నేపథ్యం పరిమితమైనదిగా ఉన్న ఎవరికైనా చూపించుట కష్టము. ఏదో వేరొక విషయాన్ని వివరించుటకు ఇవే అలంకారాలు క్రొత్త నిబంధనలో ఉపయోగింపబడినవి. ఆనాటి సంభాషణలో, అవతలి వ్యక్తి గ్రహించాలని నేనాశించన అంశాన్ని అతడు గ్రహించునట్లు చేయలేకపోయాను. అతడు, పరలోకం దాదాపుగా నిండిపోయింది గనుక మిగిలియున్న మనమందరము సరిక్రొత్త జీవనం సంతరించుకొన్న ఈ పుడమిపై జీవిస్తామని స్వాధికారంతో సంభాషించుచుండు ఒక గుంపుకు చెందినవాడై యుండెను. ఇక్కడ వ్రాయబడియున్న ప్రతీకాత్మకత పరలోకం గూర్చి వర్ణించుటకు ఆ తరువాత వాడబడింది; కానీ యెషయా తన కాలమందుండిన ప్రజలతో దేశబహిష్కృతులైనవారు తమ స్వదేశమునకు తిరిగి వచ్చుట గూర్చి మాటలాడుచుండెను, లోకము అంతమగుట గూర్చిన కాదు.

15-22 వచనాల్లో మరొక పర్యాయము, ప్రకటన గ్రంథంలోని విషయమే అన్నట్లు అర్థమిచ్చు పదజాలమును యెషయా ఉపయోగించాడు. 19వ వచనం ఇలా సెలవిస్తున్నది, “ఇక మీదట పగలు సూర్యుని ప్రకాశము నీ వెలుగుగా ఉండదు, నీకు వెలుగిచ్చుట కై చంద్రుడు ఇకను ప్రకాశింపడు; కానీ యెహోవాయే నీకు నిత్యమైన వెలుగవును, నీ దేవుడు నీకు భూషణముగా ఉండును.” దీనిని ప్రకటన 21:23-25తో పోల్చిచూడుము: “ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యుడైనను చంద్రుడైనను దానికక్కరలేదు, ఏలయనగా దేవుని మహిమయే దానిలో ప్రకాశించుచున్నది, గొఱ్ఱెపిల్లయే దానికి దీపము. జనములు దాని

వెలుగునందు సంచరింతురు, భూరాజులు తమ మహిమను దానిలోనికి తీసికొనివత్తురు. (అక్కడ రాత్రి లేనందున) దాని గుమ్మములు పగటివేళ ఏమాత్రమును వేయబడవు.” దేవుని అనుగ్రహము ఆయన ప్రజలపై మరలా ప్రకాశిస్తుందని యెషయా చెప్పుచుండెను.